# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 486 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్,శనివారం.11.10.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# సీఎం కుర్చీ కోసం ఆ ఇద్దరు రెడ్లు వెయిటింగ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై రగడ.. మరోవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఉత్కంఠ కొనసాగుతోన్న వేళ మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై కాంగ్రెస్ అధిష్టానం ఏమాత్రం సంతృప్తిగా లేదన్నారు. ఆయనను అధిష్టానం పూర్తిగా పక్కన పెట్టేసిందని తెలిపారు. రేవంత్ను దిపింతే.. ఆ సీఎం కుర్చీలో కూర్చోవడానికి ఇద్దరు రెడ్డి నేతలు సిద్ధంగా ఉన్నారని బాంబు పేల్చారు.

# ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించాం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**ఆంధ్రప్రదేశ్ వివాస్ న్యూస్ అక్టోబర్ 10**

చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి: పవన్ కల్యాణ్. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నాం: పవన్. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉంది పవన్. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం: పవన్ కల్యాణ్.ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ. రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం: పవన్. ఉప్పాడ–కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం: పవన్ కల్యాణ్. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తా: పవన్ కల్యాణ్.మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తా: పవన్ కల్యాణ్.వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తా: పవన్ కల్యాణ్. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు: పవన్ కల్యాణ్.ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతా: పవన్. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తా: పవన్.

# జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

ఉపాధ్యాయ ఖాళీల భర్తీకోసం జనవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. మార్చిలో స్పెషల్ డీఎస్సీ పరీక్షలు నిర్వహించి స్కూళ్లు ప్రారంభం అయ్యే నాటికి కొత్త టీచర్లను రిక్రూట్ చేస్తామని తెలిపారు. స్పెషల్ డీఎస్సీలో భాగంగా ఆర్థిక శాఖ 2,260 పోస్టులకు ఆమోదం తెలిపింది. డీఎస్సీకి ముందు నవంబర్లో టెట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

# విశాఖ ఇక మినీ ముంబై ఏపీ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

**రూ. 1,14,824 కోట్ల భారీ పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం!**
**విశాఖను ముంబై తరహాలో ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం**
**గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల రాకతో మారనున్న విశాఖ స్వరూపం**
**అమరావతిలో రూ. 212 కోట్లతో రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు**
**పెట్టుబడులు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం**
**ఉద్యోగుల డీఏ, భూ కేటాయింపుల అంశాలపై కూడా కేబినెట్‌లో చర్చ**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**




ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, అభివృద్ధి ప్రస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్రానికి రూ. 1,14,824 కోట్ల విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊతాన్ని ఇవ్వడంతో పాటు, వేలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయాలు పారిశ్రామిక రంగంలో ఏపీని అగ్రస్థానంలో నిలబెడతాయని భావిస్తున్నారు.

విశాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

ఈ కేబినెట్ సమావేశంలో విశాఖపట్నం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విశాఖను దేశ ఆర్థిక రాజధాని ముంబై తరహాలో ఒక శక్తివంతమైన ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఇప్పటికే గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలు విశాఖకు వస్తున్నాయని, నగరాన్ని ఒక అంతర్జాతీయ ఐటీ హబ్‌గా మార్చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులతో విశాఖ స్వరూపం పూర్తిగా మారిపోనుందని, మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

అమరావతి నిర్మాణ పనులకు వేగం

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా కూడా కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. అమరావతిలో రూ. 212 కోట్ల అంచనా వ్యయంతో నూతన రాజ్‌భవన్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. దీంతో పాటు, రాజధాని పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్లలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో 25% సీఆర్డీఏ ( సి ఆర్ డి ఏ) ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. ఈ చర్యలతో రాజధాని ప్రాంతంలో మౌలిక వసతుల కల్పన మరింత ముందుకు సాగనుంది. వీటితో పాటు పలు సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులు, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కరువు భత్యం (డీఏ) వంటి అంశాలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులకు ఆమోదం తెలపడమే కాకుండా, ఆయా సంస్థలు క్షేత్రస్థాయిలో తమ కార్యకలాపాలను వేగంగా ప్రారంభించేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల మంత్రులపై ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతో కష్టపడుతున్నాం. ఈ ప్రణాళికల ఫలాలు ప్రజలకు చేరేలా, వాటి ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా వివరించాలి," అని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మంత్రులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

# నేడు మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ సమావేశం

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 10 హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకు వెళ్లాలా లేదా.. ఆర్డినెన్స్ఆమోదానికి ప్రయత్నంచేయాలా అనేదానిపై చర్చ కోర్టుతీర్పును అధ్యయనం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుంటే ఎదురయ్యే సమస్యలపైనా చర్చ












# బయో ఎనర్జీకి ఉజ్వల భవిష్యత్తు..!

నెల్లూరు ప్రతినిధి : రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు, బయో ఎనర్జీకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం, ఈదగాలి గ్రామంలోని చింతా శశిధర్ ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్, నందగోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్ ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, అదే స్ఫూర్తితో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలుపుతామని అన్నారు. ఈదగాలి గ్రామంలో 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలో లీటర్ల ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తోందన్నారు. దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు ద్వారా రైతులకు మేలు జరుగుతోందన్నారు. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ దేశ ప్రగతికి తోడ్పడుతు న్నారన్నారు. పశుసంపదను, మన వారసత్వాన్ని కాపాడేందుకు థ్రెడ్‌మిల్ మిషన్‌పై ఎద్దులతో వ్యాయామం చేయిస్తూ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేలా నూతన ప్రయోగం చేయడం అభినందనీయమ న్నారు. ఇక్కడి గోశాలలో సుమారు 400 పైగా పశుజాతులను సంరక్షిస్తూ మన వారసత్వ సంపదను ముందుకు తీసుకెళ్లడం గొప్ప విషయమని చెప్పారు. నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్న చింతాశశిధర్ ఫౌండేషన్‌ను సిఎం అభినందించారు.




# ఘరానా మోసం సీఎం ఫేస్తో ఏఐ





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

ఏఐతో ఏకంగా సీఎం చంద్రబాబు, దేవినేని ఉమ ఫేస్లతో ఓ దుండగుడు తెలంగాణ టీడీపీ నాయకులను బురిడీ కొట్టించాడు. సీఎం ఫేస్తో నకిలీ వీడియో కాల్స్ చేసి డబ్బులు వసూళ్లు చేయడంతో పాటు 18 మంది తెలంగాణ టీడీపీ నాయకులను విజయవాడకు రప్పించాడు. తీరా అక్కడి వెళ్లిన నాయకులు ఓ హెూటల్ సిబ్బందితో గొడవకు దిగగా పోలీసులు రంగంలోకి దిగారు. ఆ తర్వాత దేవినేని ఉమకు ఫోన్ చేయగా.. అసలు విషయం తెలుసుకొని తాము మోసపోయినట్లు సైలెంట్గా వెళ్లిపోయారు.

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఐదు తీర్మానాలను చేసిన అధ్యక్షురాలు తెలంగాణ జాగృతి కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

టీజీపీఎస్సీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రిజర్వేషన్లను రద్దు చేసే విధంగా ఉన్న జీవో 29 ను రద్దు చేయాలీ. ఈ ఐదు తీర్మానాలను గవర్నర్, సీఎంలకు పంపిస్తాం

# రిజర్వేషన్లు పెంచమని అడిగే వాళ్లని జైళ్లల్లో పెట్టాలి

## ఇది రేవంత్ రెడ్డి అసలు స్వరూపం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

గతంలో బీసీ రిజర్వేషన్ ల పెంపుకి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలుబీసీ రిజర్వేషన్ల పై ఇలా మాట్లాడిన రేవంత్ రెడ్డి 42% శాతం రిజర్వేషన్లు దక్కేలా సరైన చర్యలు చేపడుతాడు అని మన భ్రమ

# రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ఎన్డీపీఎల్పై ప్రత్యేక దాడులు

## పహాడ్ షరీఫ్ వద్ద వాహనాల తనిఖీలు పట్టుబడిన 198 మద్యం బాటిళ్లు ..



**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

పట్టుబడిన బాటిళ్ల రూ. 8 లక్షల విలువ అంచనా.. రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ టీమ్లు పహాడ్ షరీఫ్ ప్రాంతంలో ఇన్ఫోర్స్మెంట్ టీమ్లు అన్ని కలిసి వాహనాల తనిఖీలు శుక్రవారం ఉదయం చేపట్టారు. ఢీల్లీ, గోవా ప్రాంతాల నుంచి తీసుక వస్తున్న మద్యం బాటిళ్లను తనిఖీలు చేపట్టి 198 మద్యం బాటిళ్లలను స్వాధీనం చేసు కున్నారు. తెలంగాణ ఎక్సైజ్ నిబంధనలకు వ్యతిరేకంగా విమానాల్లోను, బస్సుల్లోను, కార్లలోను గోవా, ఢిల్లీ ప్రాంతాల నుంచి తీసుక వచ్చిన బాటిళ్లను వాహనాల్లో పెట్టుకొని తీసుక వెలుతున్న తరుణంలోవాటిని స్వాధీనం చేసుకొని 12 మంది పై కేసులు నమోదు చేశారు. పట్టుకున్న మద్యం విలువ రూ. 8 లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు. వాహనాల తనిఖీల్లో ఏఈఎస్ జీవన్ కిరణ్తో పాటు ఎన్ఫోర్స్మెంట్ సీఐ సుబాష్ చందర్రావు, బాల రాజు, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రవి,అఖిల్ సిబ్బంది పాల్గొన్నారు. ఎన్డీపీఎల్ మద్యాన్ని పట్టుకున్న రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ టీమ్ను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డ్కెరెక్టర్ షాన్వాజ్ ఖాసీం, రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దశరథ్, అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్, ఇతర అధికారులు అభి నందించారు.

# ఐక్యరాజ్యసమితి వేదికపై భారత్ తరపున గళమెత్తిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ





**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

న్యూయార్క్, అక్టోబర్ 2025 ప్రపంచ దేశాలన్నీ కలిసి అభివృద్ధి చెందాలన్నదే భారతదేశం ఆశయం అని పెద్దపల్లి ఎంపీ.గడ్డం వంశీ కృష్ణ. అన్నారు. న్యూయార్క్లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి (UN) రెండో కమిటీలోని మ్యాక్రో ఎకనామిక్ పాలసీ ప్రశ్నలు మరియు ఫైనాన్సింగ్ ఫర్ డెవలప్మెంట్ పై సాధారణ చర్చలో ఆయన భారతదేశం తరపున ప్రసంగించారు.

ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ

"ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం సంక్షోభ దశలో ఉంది. వృద్ధి మందగించింది. ఇలాంటి సమయంలో ప్రపంచ వాణిజ్యం సమ్మిళిత వృద్ధికి ఇంజిన్లా పనిచేయాలి. న్యాయమైన, పారదర్శకమైన, సమగ్ర వాణిజ్య వ్యవస్థకే భారత్ ఎప్పుడూ మద్దతు ఇస్తుంది" అని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు అవసరమని, అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతుక ప్రపంచ వేదికలపై వినిపించాలన్నది భారతదేశం అభిప్రాయం అని తెలిపారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO) ఆధ్వర్యంలో ఉన్న అంతర్జాతీయ వ్యాపార నియమాలకు దేశాలన్నీ కట్టుబడి ఉండాలని ఆయన సూచించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యం గ్లోబల్ వ్యాల్యూ చైన్లో పెరగాలి, అప్పుల పారదర్శకత మరియు సమర్థవంతమైన నిర్వహణ అత్యవసరం అని ఎంపీ పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధి సాధించాలంటే పెట్టుబడులను వేగంగా సమీకరించాలి. అన్ని దేశాలు కలిసికట్టుగా ముందుకు సాగితేనే స్థిరమైన ప్రపంచ అభివృద్ధి సాధ్యం" అని. వంశీ కృష్ణ పిలుపునిచ్చారు.

గడ్డం వంశీ కృష్ణ కార్యాలయం, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు (లోక్సభ)

# భూపతి రెడ్డి తల్లి నరసమ్మ ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి






**నిజామాబాద్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

తల్లి మరణంతో దుఃఖంలో ఉన్న నిజామాబాద్ (గ్రామీణ) శాసనసభ్యుడు భూపతి రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. నిజామాబాద్లో జరిగిన భూపతి రెడ్డి, తల్లి లక్ష్మీ నరసమ్మ ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి, తో పాటు మంత్రి ధనసరి అనసూయ సీతక్క , సలహాదారు వేం నరేందర్ రెడ్డి , మహమ్మద్ అలీ షబ్బీర్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎంచంద్రబాబు15 అభివృద్ధి ఇమేజ్ ఉన్న ఏకైక పాలకుడు !

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాడు .. ముఖ్యమంత్రిగా 15ఏళ్లు పూర్తి చేసుకున్నారు. 1995 సెప్టెంబర్ 1న తొలి సారి సీఎం పదవిని చేపట్టారు. అప్పటి నుంచి ఆయన మూడు సార్లు ఓడిపోయారు. మూడు సార్లు గెలిచారు. పదిహేనేళ్ల పాటు సీఎం పదవిలో ఉన్నారు. మిగతా కాలం అంతా ప్రతిపక్ష నేతగా ఉన్నారు. దక్షిణాదిలో ఏపీ వంటి రాష్ట్రాల్లో ఓ రాజకీయ నేత ముఖ్యమంత్రిగా పదిహేనేళ్ల పాటు పని చేయడం అంటే అసాధారణం. దక్షిణాదిలో కరుణానిధి, పుదుచ్చేరి రంగస్వామి తర్వాత చంద్రబాబునాయుడే. ఈ పదవి కాలం ముగిసే సరికి వారినీ అధిగమిస్తారు. కులమతాలు, ప్రాంతాల రాజకీయంలో కొట్టుమిట్టాడే ఏపీలో చంద్రబాబు నాలుగోసారి సీఎం అయ్యారంటే.. దానికి కారణం ప్రజల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత, చేస్తున్న పని పట్ల పవిత్రత ఉండటమే. ప్రజల కోసమే రాజకీయం చేయడం అనే దాన్ని ఆయన మనసా వాచా నమ్ముకున్నారు. రాష్ట్రాన్ని బాగు చేస్తే.. ప్రజల్ని అభివృద్ధి చేస్తే ఆ ప్రజలే తన వెంట ఉంటారని నమ్ముతారు. అభివృద్ధికి ఓట్లు వేయరు అని ఎంత ఎంత మంది ఎన్ని విశ్లేషణాలు చేసినా ఆయన మాత్రం తగ్గరు. నిజానికి చంద్రబాబు ఇమేజ్ అభివృద్ధి.. ఆయన పడే కష్టం.. బాగు చేసే విధానం చూసే అందరూ ఫ్యాన్స్ అవుతారు . అదే ఇమేజ్ ఆయనను ఇంత కాలం రాజకీయాల్లో బలమైన శక్తిగా నిలబెట్టింది. దేశంలో చాలా మంది సుదీర్ఘ కాలం పదవుల్లో కొనసాగిన నేతలకు ఓ బలమైన భావోద్వేగం అండగా ఉంటుంది. కులం , మతం లేదా ప్రాంతం ఇలాంటి భావోద్వేగాలకు నాయకత్వం వహించి నేతుల ఎక్కువకాలం పదవుల్లో ఉన్నారు. కానీ చంద్రబాబు వారందటికి భిన్నం. ఆయన అభివృద్ధి రాజకీయాలు చేస్తారు. ఆ ఇమేజ్ తోనే కొనసాగుతున్నారు. ఇదే అంశం చంద్రబాబును దేశ రాజకీయాల్లో ప్రత్యేకంగా నిలబెట్టింది. ఆయన ముఖ్యమంత్రిగా తన జర్నీని ప్రారంభించినప్పుడు ఎంత డెడికేటెడ్గా ఉన్నారో%ా% నాలుగోసారి సీఎం అయిన తర్వాత కూడా అంతే ఉన్నారు. రాజకీయాల్లో తగిలే ఎదురుదెబ్బలను తట్టుకోవడం చిన్న విషయం కాదు. కానీ అన్నీ పార్ట్ ఆఫ్ జర్నీ అనుకుని తట్టుకుని నిలబడుతూ ముందుకు సాగితేనే విజయాలు లభిస్తాయి. ఆ విషయంలో చంద్రబాబు అందరికీ స్ఫూర్తి.

# ఇది మోడీజీ అంటే... ఇది మోడీ స్థాయి!

## కొన్ని జడ పదార్థాలకి అర్థం కాని – బ్రహ్మపదార్థం మోడీ!

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**



120 మంది ప్రతినిధులతో పాటు భారత్ పర్యటనకు బయలుదేరుతున్న UK ప్రధాని కీర్ స్టార్మర్, తన విమాన కాక్పిట్లోనే భావోద్వేగంతో చెబుతున్న మాటలివి...
"ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారత్ వైపు మనం బయలుదేరుతున్నాం అక్కడ మోడీజీ నాయకత్వంలో సూపర్ పవర్ అవుతున్న దేశంతో కీలక వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోబోతున్నాం"

ఒకప్పుడు "పాములు పట్టుకునే దేశం" అని ఎగతాళి చేసిన వారు

ఈరోజు భారత్తో వ్యాపారం చెయ్యడం అదృష్టంగా భావిస్తున్నారు.

బహుశా భారత్ చరిత్రలో ఇదే మొదటిసారి UK నాయకుడు ఇంత పెద్ద (120 మంది)ప్రతినిధి బృందంతో భారత్ పర్యటనకు రావడం! అదే మోడీజీ మేజిక్, అదే భారత్ రైజ్!









ప్రమాదవశాతు గాయాపడిన పలువురిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి, ఎల్లవేళలా వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.

# గిరిజన తండాలలో పోషణ మాసోత్సవాలు ఘనంగా

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**








చిట్టీ రామవరం 1, 2 కేంద్రాల్లో పోషణ మాసోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకురాలు పార్వతి ముఖ్య అతిథిగా పాల్గొని అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

గర్భిణీలు, బాలింతలు తక్కువ ఖర్చుతో దొరికే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తినడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం రక్తం శాతం 11 నుంచి 12 శాతం వరకు పెరిగేలా ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పప్పు ధాన్యాలు కూడా తప్పనిసరిగా తినాలని ఆమె తెలిపారు. ప్రతి నెల బరువు పెరుగుదలపై దృష్టి పెట్టాలని, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే ఒక్కపూట భోజనం, పాలు, గుడ్డు, పోషకాహారం అక్కడికక్కడే తీసుకోవాలని సూచించారు. కిశోర బాలికలు పల్లి చిక్కీలు రోజుకు ఒక్కటే తినాలని, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించు కోవాలని చెప్పారు. పల్లి చిక్కీల వలన రక్త శాతం ఎంత పెరిగిందో కూడా తెలియజేయాలని సూచించారు. బాల్యవివాహాలు జరగకుండా అందరూ కృషి చేయాలని కోరారు. 6 నెలల నుండి 3 సంవత్సరాల వయసున్న పిల్లల బరువు, ఎత్తు సరితూగేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె చెప్పారు. ప్రతి నెల ఒకటవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు పిల్లల బరువులు కొలవాలని సూచించారు. తల్లులతో కలిసి ప్రతిజ్ఞ చేయించి, ఇంటింటికీ ప్రచార ర్యాలీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు శ్రీదేవి, తులసీ బాయి, భాస్థీ దావకన్ వైద్యురాలు ఝాన్సీరాం, జి ఎన్ ఎం, హెల్పర్ సిబ్బంది మీనా, కళ్యాణి, భవాని, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ లో బంగారం షాపులను టార్గెట్ చేస్తున్నా దుండగులు.

బంగారం షాపు చోరీకి యత్నం
మక్తల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా.మక్తల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్. కీ కూతవేటు దూరంలో ప్రధాన రహదారిపై గల బంగారు దుకాణంలో దుండగులు చోరీకి యత్నించి విఫలమయ్యారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మక్తల్ పట్టణంలో శుక్రవారం తెల్లవారు జామున దుండగులు విష్ణు జ్యువెలర్స్ ద కాణ షట్టర్ తాళాలు పగులగొట్టి చోరీకి య త్నించారు. గోల్డ్ షాపు్క సెంటర్ లాక్ ఉండ డంతో గోడకు రంధ్రం చేసేందుకు యత్నించారు. అది పడకపోవడంతో చేసేదేమీ లేక వెళ్లిపోయారు. యజమాని ముఖేశ్ శుక్రవారం ఉదయం వచ్చి చోరీ యత్నం ఘటనను గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు చుట్టుపక్కల సీసీ కెమెరా లను తనిఖీ చేస్తున్నారు. మక్తల్ పట్టణంలో రెండు వారాల్లో నాలుగు దొంగతనాలు జరగడం పోలీసులకు సవాల్గా మారింది.

# కృష్ణ చెక్పోస్ట్ ను. పరిశీలించిన మక్తల్ సీఐ



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణ బ్రిడ్జి బార్డర్ చెక్పోస్ట్ను మక్తల్ సీఐ రామ్ లాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెకోపోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బందిని ఆయన పర్యవేక్షించి వాహనాల తనిఖీల విధానం, భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం వాహనాలు తనిఖీ చేయాలన్నారు. వాహనాల నంబర్లను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.

# ఏపీలో భారీ పోలీస్ రిక్రూట్మెంట్కు సన్నాహాలు11,639 పోస్టుల భర్తీకి డీజీపీ ప్రతిపాదన

ప్రభుత్వానికి లేఖ రాసిన డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా
పెరుగుతున్న సైబర్ నేరాలు, సోషల్ మీడియా సవాళ్ల ప్రస్తావన
సివిల్ విభాగంలో 315 ఎస్సై, 3,580 కానిస్టేబుల్ ఖాళీలు
ప్రభుత్వం ఆమోదిస్తే త్వరలోనే కొత్త నోటిఫికేషన్
ఇటీవలే 6,100 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10

ఏపీలో నిరుద్యోగులకు త్వరలోనే శుభవార్త అందే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్ర పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న 11,639 పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గత నెల 29న రాష్ట్ర హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్కు ఆయన ఒక లేఖ రాశారు. ప్రభుత్వ అనుమతి లభించిన వెంటనే భారీస్థాయిలో పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదని డీజీపీ తన లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు పెరిగిపోవడం, సోషల్ మీడియా ద్వారా కొందరు అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తుండటం పోలీసులకు సవాలుగా మారుతోందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖలో సిబ్బంది కొరతను అధిగమించాల్సిన అవసరం ఉందని, వెంటనే నియామకాలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలీసు శాఖలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్), ఏపీఎస్పీ, కమ్యూనికేషన్స్ వంటి వివిధ విభాగాల్లో ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి మొత్తం 11,639 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు డీజీపీ తన నివేదికలో తెలిపారు. వీటిలో సివిల్ విభాగంలో 315 ఎస్సై పోస్టులు, 3,580 కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. అలాగే 96 ఆర్ఎస్ఐ, 2,520 ఏపీఎస్పీ కానిస్టేబుళ్ల పోస్టులు కూడా భర్తీ కావాల్సి ఉంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 2022 నవంబరులో 6,100 కానిస్టేబుల్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసినా, నియామకాలు పూర్తికాలేదు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటీవలే ఆ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిచేసింది. ఇప్పుడు డీజీపీ ప్రతిపాదించిన 11 వేలకు పైగా పోస్టులకు కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే, అది నిరుద్యోగ యువతకు, పోలీసు శాఖ పటిష్ఠతకు ఎంతో మేలు చేస్తుందని భావిస్తున్నారు.

# వయోజనులకు అక్షరాస్యతకు 'ఉల్లాస్'



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్లో ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి నిజాముద్దీన్ ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉల్లాస్ పథకం లక్ష్యమన్నారు.

# తిరుపతికి ప్రత్యేక రైలు తక్షణం నడపాలి: రైల్వే డి.ఆర్.యు.సి.సి సభ్యుడు వై. శ్రీనివాస్ రెడ్డి డిమాండ్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాచలం దైవ దర్శనానికి వచ్చిన ప్రత్యేక రైలు సందర్భంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ను సందర్శించిన సికింద్రాబాద్ రైల్వే డివిజనల్ మేనేజర్ గోపాల కృష్ణయ్య ను సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు డి.ఆర్.యు.సి.సి సభ్యుడు వై. శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పలు రైల్వే అభివృద్ధి అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం రోడ్ కొత్తగూడెం తిరుపతి పుణ్య క్షేత్రమనకు ప్రత్యేక రైలును తక్షణమే నడపాలి. రైల్వే అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం ఈ రైలును త్వరగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అలాగే కరోనా కాలంలో రద్దయిన డోర్నకల్%-%కాజీపేట ప్యాసింజర్ రైలును పునరుద్ధరించి తక్షణమే నడపాలని కోరారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు అనేక సంవత్సరాలుగా నత్తనడకన సాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, "ప్రయాణికుల సౌకర్యార్థం వెయిటింగ్ హాల్స్, వాష్రూమ్స్, ఎస్కలేటర్ల వంటి మౌలిక వసతులు తక్షణమే ఏర్పాటు చేయాలి," అని సూచించారు. అదేవిధంగా సింగరేణి స్పెషల్ ట్రైన్కు పూర్వంలాగానే పూర్తి బోగీలతో నడపాలి,సూపర్ ఫాస్ట్ మరియు కాకతీయ ట్రైన్లకు అదనంగా రెండు ఏసీ కోచ్లు, రెండు స్లీపర్ కోచ్లు కలపాలని కోరారు.వివిధ రైల్వే లైన్ను ఏర్పాటు చేసి కొత్తగూడెంను రైల్వే జంక్షన్గా అభివృద్ధి చేయాలి, తద్వారా ప్రాంతీయ అభివృద్ధికి ఊతమిస్తుందని తెలిపారు. కొత్తగూడెం నగరంలో ఉన్న ప్రగతి మైదానం,రాజీవ్ పార్క్, ఎన్జీవోస్ కాలనీ ప్రాంతాల ప్రజల కోసం రైల్వే ట్రాక్పై పాత దారిని పునరుద్ధరించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం రోడ్ రైల్వే ఏరియా ఆఫీసర్, రైల్వే పోలీసులు, ఇన్స్పెక్టర్, స్టేషన్ మేనేజర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇండియా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆఫ్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సయ్యద్ అర్షద్

## అభినందించి సన్మానించిన ఏ టి ఈ సి జిల్లా అధ్యక్షులు మాళోత్ బాలు నాయక్



నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి

వాకో ఇండియా కిక్ బాక్సింగ్అసోసియేషన్ ఆఫ్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సయ్యద్ అర్షద్ కి ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ మొక్కలు బహుమతి ఇచ్చి శాలువాతో సన్మానించారు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2004 నుండి కిక్ బాక్సింగ్, కరాటే లో ఎన్నో రాష్ట్ర అంతర్రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ మ్యాచ్ లో బంగారు పతకం, ఛాంపియన్షిప్ సాధించారు.పలువురు ప్రముఖులు ఆయనను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అర్షద్ మరోసారి కిక్ బాక్సింగ్ జిల్లా అధ్యక్షుడుగా రెండోసారి ఎన్నిక అయినా సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# మా సమాచారంను దొంగిలించి-మా స్వహస్తిని వేరే వారికి ఆన్లైన్ చేసిన-విఆర్ఓ పై చర్యలు తీసుకొని-మా తండ్రి ఆస్తిని మాకు చెందాలా చేయాలి అని! మానవ హక్కుల-పరిరక్షణ ప్రజా సమితిని ఆశ్రయించిన బాధితులు!




నివాస్ న్యూస్:గంపలగూడెం అక్టోబర్,11

గంపలగూడెం మండలం కనుమూరు గ్రామానికి చెందిన గాజుల బాబులు ఇద్దరు కుమార్తెలు మొదటి కుమార్తె మాచినేని నాగమణి,రెండవ కుమార్తె దోమందుల నాగమణి

మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి కార్యాలయమును ఆశ్రయించారు.

ఈ సందర్భంగా వారు మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ మెహర్ బాబాతో వారి మరణం విన్నవించారు.

మా తాతల నుండి మా తండ్రిగారికి వచ్చిన ఆర్ఎస్ నెంబర్ 273 /2 సర్వే నెంబర్లులో 3.96 సెంట్లు భూమి ఉ ండగా దానిలో 2- ఎకరాల భూమిని పెద్ద కుమార్తెను అయినా నాకు నా తండ్రి బాబులు పసుపు కుంకుమల కింద ఇచ్చి ఉ న్నారు మిగిలిన ఎకరం 1.96 సెంట్ల భూమిని రెండవ కుమార్తె అయిన నాగమణికి చెందే విధంగా చేసే సమయంలోమా తండ్రి అనారోగ్యానికి గురైన కారణముగా ఆసుపత్రిలో చేర్చి యున్నాము


ఈ నేపథ్యంలోనే మాకు బంధువులు మా తండ్రి

ఈ భూమిని వారికి రాసిచ్చినట్లుగా అబద్ధాలు చెప్పుకుంటూ మోసకరమైన కాగితాలు చూపించుకుంటూ ఉ న్న నేపథ్యంలో విఆర్ఓ ప్రభాకర్ రెడ్డిని మేము ఆశ్రయించగా అందుకు ఆయన డెత్ సర్టిఫికెట్ తీసుకొస్తే మీకు భూమిని ఆన్లైన్ చేయుటకు అవకాశం ఉంటుందని తెలపగా మేము అతని మాటలు నమ్మి డెత్ సర్టిఫికెట్ తీసుకొచ్చి ఇచ్చిన తర్వాత వీఆర్వో ప్రభాకర్ రెడ్డి కావాలని దురుద్దేశంతో రెండుసార్లు రిజెక్ట్ చేసే విధంగా పన్నాగాలు పని మా మేము తెచ్చిన డెత్ సర్టిఫికెట్ తో మాకు చెందవలసిన భూమిని వేరే వారికి ఆన్లైన్ చేసి ఉన్నారు.

మా సమాచారం దొంగిలించడవే కాక మాకు చెందవలసిన ఆస్తిని వేరే వారికి ఆన్లైన్ చేసిన వీఆర్వో ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకొని

మా స్వహస్తిని మాకు తిరిగి అందించాలని గంపలగూడెం పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసి ఉన్నాము సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని కూడా కలిసి జరిగిన విషయాన్ని వివరించి విఆర్వో ప్రభాకర్ రెడ్డి పై ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర డీజీపీ కి యావత్ లంబాడీల (బంజారా) బిడ్డల మనోభావాలను దెబ్బతీసేల సమాజంలో అవమానించేలా జరుగుతున్న దాడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రిప్రజెంటేషన్ ఇవ్వనున్న "లంబాడీ సంఘాల ముఖ్య నాయకులు.


LAMBADI'S IKYA VEDIKA (LIVE)
లంబాడీల ఐక్య వేదిక
(Regd.No.1012-2017)


To
The Director General of Police
Telangana State
Hyderabad

2. Dehumanizing comparison of Lambadi women, referring to our tribal mothers as "pigs" in a shameful and humiliating manner.

3. Issuing threats that Lambadis would be beaten and humiliated if they attend the Sammakka-Sarakka festival in Mulugu.

P.T.O

Office: H.No.2-1-25, Rd No.2, Mamatha Nagar, Nagole, Hyderabad - 500068, Ph: 9963701329, Web: livebanjara.org.


4. Labeling the entire Banjara community as "criminals" and "cruel," which is a clear case of stereotyping and hate propaganda against us in Telangana society.

Thanking you,

హనుమకొండ జిల్లా 10,నివాస్ న్యూస్ ప్రతినిధి:-

ఈరోజు "తెలంగాణ రాష్ట్ర డీజీపీ కి యావత్ లంబాడీల (బంజారా) బిడ్డల మనోభావాలను దెబ్బతీసేల సమాజంలో అవమానించేలా జరుగుతున్న దాడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రిప్రజెంటేషన్ ఇవ్వనున్న ది లి"లంబాడీ సంఘాల ముఖ్య నాయకులు.

లంబాడీల (బంజారా) సంస్కృతి సాంప్రదాయలపై అనుచిత వాఖ్యలు చేస్తు, జాతిని దుషిస్తూ అవమాన పరుస్తూ, తెగల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేల వ్యవహరిస్తున్న తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ పై ఈరోజు 10/10/2025, శుక్రవారం నాడు మధ్యాహ్నం 03:30 ని"లకు లక్డీకాపూల్ నందు "తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో" డీజీపీ. శివధర్ రెడ్డి ఐ పీ ఎస్ కి కలిసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రిప్రజెంటేషన్ ఇవ్వనున్న లిలంబాడీల (బంజార) ఐక్యవేదిక"రాష్ట్ర అధ్యక్షులు ది "డా.రాజ్ కుమార్



జాదవ్" మరియు లంబాడ/బంజార సంఘాల నాయకులు, ఉద్యోగులు.

నోట్ : అనంతరం 4:40 పీఎం కి మీడీయ సమావేశం . ఇట్లు / ప్రో.మంగీలాల్ నాయక్. లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఉద్యోగుల సమన్వయకర్త.

# నాగటి నారాయణ జీవితం నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శం వర్ధంతి సభలో : రాష్ట్ర కార్యదర్శి బి.రాజు

## ఘన నివాళులు అర్పించిన నాయకులు,కార్యకర్తలు

నివాస్ న్యూస్ కొత్తగూడెం

టీఎస్యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగటి నారాయణ గారి తృతీయ వర్ధంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎస్యుటిఎఫ్ కార్యాలయం టీచర్స్ భవన్లో వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాగటి నారాయణ గారి చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. కృష్ణ, బి. కిషోర్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షులు బి. వరలక్ష్మి, జిల్లా కోశాధికారి ఎస్. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి యం. పద్మారాణి, ఈ. హాథిరామ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా కార్యదర్శి ఎస్కె దస్తగిరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల



బాధ్యులు జి. నాగేశ్వరరావు, ఎం. రాందాస్, బి. లక్ష్మ, బి. ఈరు, మాన్సింగ్, నరసింహారావు, లక్ష్మణ్, చంద్రరావు, కే. వెంకటేశ్వర్లు, భానుప్రియ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 22 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపు

అమరావతి బ్యూరో : ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల ఫీజు గడువును ఇంటర్మీడియట్ బోర్డు పొడిగించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఇంటర్మీడియట్ బోర్డు ఇన్ఛార్జి కార్యదర్శి భరత్ గుప్తా శుక్రవారం విడుదల చేశారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా చెల్లించే గడువు అక్టోబరు 10తో ముగియగా, దీనిని ఈ నెల 22 వరకు పొడిగించారు. ఈ నెల 22 వరకు రూ.1000 అపరాధ రుసుంతో చెల్లించే గడువును ఈ నెల 30 వరకు పొడిగించారు. మరోసారి ఫీజు చెల్లించే గడువు పొడిగించే అవకాశం ఉండదని వెల్లడించారు.

## బ్రిడ్జీల నిర్మాణ పనులలో నాణ్యతను పాటించాలి: టి.డబ్ల్యు.ఈ ఈ టి.మధుకర్

దుమ్ముగూడెం - చర్ల ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లు, బ్రిడ్జీల నిర్మాణ సర్వే



నివాస్ న్యూస్ భద్రాచలం,

ప్రాజెక్ట్ అధికారి భద్రాచలం వారి ఆదేశాల మేరకు దుమ్ముగూడెం, చర్ల ఏజెన్సీ ప్రాంతాల్లో వివిధ రోడ్లు మరియు బ్రిడ్జీల నిర్మాణ ప్రక్రియ కోసం ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వే కార్యక్రమంలో నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. మధుకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హెవీ లోడుతో వచ్చే అంతర్రాష్ట్ర వాహనాలకు తగిన విధంగా స్పెసిఫికేషన్లు నిర్ణయించి, ఎక్కువకాలం మన్నికతో ఉండేలా గిరిజన సంక్షేమ శాఖ ద్వారా చేపట్టే రోడ్లు మరియు బ్రిడ్జీల నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని సూచించారు. సర్వే కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీర్లు శ్రీనివాస్, హరీష్, సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సింగిల్ ఫేజ్ నుండి త్రీ ఫేజ్ మీటర్‌కు మార్చేందుకు కన్స్యూమర్ వద్ద లంచం డిమాండ్ చేసిన విద్యుత్ ఏఈ

రూ.15,000 లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు



హైదరాబాద్ న్యూస్ అక్టోబర్ 10

హైదరాబాద్ - లాలాగూడ పరిధిలో తాను చేపట్టిన విద్యుత్ కాంట్రాక్టుకు సంబంధించిన స్థలంలో, సింగిల్ ఫేజ్ నుండి త్రీ ఫేజ్ మీటర్లకు మార్చేందుకు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు కన్స్యూమర్ వద్ద లంచం డిమాండ్ చేసిన ఏఈ భూమిరెడ్డి సుధాకర్ రెడ్డి బాధితుడి ఫిర్యాదు మేరకు రూ.15,000 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

## అయోధ్య రామాలయంలో ధ్వజారోహణ



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10

అయోధ్య లో భవ్య రామమందిర నిర్మాణం పూర్తయ్యింది. దీంతో ప్రధాని మోదీ సారథ్యంలో నవంబర్ 25న అయోధ్య ప్రధాన ఆలయంపై జెండాను ఎగురవేసి ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ క్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ మోదీకి ఆహ్వానం పంపింది. ఈ వేడుకలు రామాలయం నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు చెబుతాయని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్టు పేర్కొన్నారు.


## రూ. కోటి డ్రగ్స్ సీజ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10

రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ రాకెట్ గుట్టును రట్టు అయ్యింది. 7 కిలోల ఓపీఎం, 2 కిలోల పాపిస్ట్రా డ్రగ్స్ను రాచకొండ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్ ఫెడ్లర్లలో ఒకరిని పోలీసులు అరెస్ట్ చేయగా.. మరో వ్యక్తి పరారయ్యాడు. పట్టుబడిన డ్రగ్స్ విలువ.. దాదాపు కోటి రూపాయలు ఉంటుందని అధికారులు తెలిపారు.

## పొగాకు కంపెనీలో భారీ అగ్నిప్రమాదం



సింగరాయకొండ నివాస్ న్యూస్ అక్టోబర్ 10

ప్రకాశం జిల్లా సింగరాయకొండ లోని బెల్లం కోటయ్య ప్రైవేటు పొగాకు లిమిటెడ్ లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గురువారం అర్ధరాత్రి తర్వాత ఆగస్మాత్తుగా కంపెనీలో మంటలు చెలరేగి భారీగా ఆస్తి నష్టం జరిగింది. ప్రస్తుతం శుక్రవారం తెల్లవారుజామున కూడా అగ్నిమాపక శాఖ అధికారులు మంటలను అదుపు చేస్తున్నారు. అయితే కంపెనీకి భారీగా కోట్లల్లో ఆర్థిక నష్టం జరిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే అగ్ని ప్రమాదం ఎలా జరిగింది? ఎంత మొత్తంలో ఆర్థిక నష్టం వాటిల్లింది అనే విషయం తెలియవలసి ఉంది.

## నేటి నుండి ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు

మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు

పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ



సంగారెడ్డి, అక్టోబర్ 10, నివాస్ న్యూస్...రెండు రోజులపాటు జరగబోయే ఉర్సు ఉత్సవాలు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయనీ. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తూ, హిందూ–ముస్లిం సోదరభావాన్ని ప్రతిబింబిస్తున్నాయని పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ అన్నారు.సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 11 నుండి రెండు రోజుల పాటు జరుగనున్నాయని పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. మొదటి రోజైన 11వ తేదీ శనివారం సంగారెడ్డిలోని జామా మస్జిద్ నుండి సాయంత్రం 5 గంటలకు గంధం ఊరేగింపు, రాత్రి 8గంటలకు ఇర్ఫాని దర్గాలో గంధారాధన, 9 గంటలకు ఆల్ ఇండియా ముషాయిరా ఉంటుందని అన్నారు.ఈ ముషాయిరా కార్యక్రమంలో ప్రముఖ కవులు ఫారూఖ్ రజా శేగావ్, నయిమ్ ఫరాజ్ అకోలా,మీసం గోపాల్ పూరి బీహార్, అత్యబ్ ఏజాజ్ హైదరాబాదీ , సుందర్ మాలేగాని మహారాష్ట్ర, ఇర్షాద్ అంజుమ్ మాలేగావ్, అజీమ్ షాద్ రాయ్ పూరి, సాబేర్ బసుమతి మహారాష్ట్ర, మనోవర్ షా జింటూర్, డాక్టర్ రజీ షుత్తరీ నిజాంబాద్, షకీల్ జహీరాబాదీ పాల్గొంటారని తెలిపారు.రెండవ రోజు 12వ తేదీ ఆదివారం సాయంత్రం దీపారాధన, ఖవ్వాలి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు భోజన ఏర్పాటు చేశామని అన్నారు. ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు , స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, మత పెద్దలు హాజరు కానున్నారని తెలిపారు. అదేవిధంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను సన్మానించి ఇర్ఫానీ అవార్డులను అందజేయనున్నట్లు తెలిపారు.ఉత్సవాల సందర్భంగా విచ్చేసే మహిళా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశామన్నారు, ఉత్సవాల కోసం ఇర్ఫాని దర్గాను ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ అదేవిధంగా ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలతో పాటు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా విశాలమైన పార్కింగ్, విద్యుత్, భద్రత,శుభ్రత వంటి సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని పీఠాధిపతి అన్నారు. ఈసారి ఉత్సవాలు మరింత వైభవంగా నిర్వహిస్తున్నట్లు అదేవిధంగా విచ్చేసే భక్తులకు సేవలు అందించేందుకు ఇర్ఫానీ దర్గా వాలంటీర్స్ అనునిత్యం అందుబాటులో ఉంటారని తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఇర్ఫానీ దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ కోరారు. ఈ కార్యక్రమంలో అల్ హజ్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఫైసల్, మహమ్మద్ ఖాలీఖ్ హుస్సేనీ, అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, నోమాన్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దర్గా కమిటీ షేక్ షకీల్ అహ్మద్ ఇర్ఫానీ, షబ్బీర్ అహ్మద్ హష్మీ, సయీద్ బిన్ సాలెహ్, మహమ్మద్ బిన్ యహియ ఇర్ఫానీ, సలీమ్ ఖాన్, మీర్ అసద్ అలీ ఇర్ఫానీ, అతర్ గౌస్వి తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డర్ మాటూరి మహావిష్ణును సత్కరించిన సింగరేణి జిఎం దామోదర్

నివాస్ న్యూస్ కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ వర్క్‌షాప్‌కి చెందిన డి.ఎల్.ఆర్ కార్మికుడు మాటూరి మహావిష్ణు గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించిన సందర్భంగా ఆయనను సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ వర్క్‌షాప్ జిఎం ఎన్. దామోదర్ ఘనంగా సత్కరించారు. చెన్నైలో శ్రీబాలమురుగన్ కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో ప్రపంచవ్యాప్తంగా కరాటే మాస్టర్స్ నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొని మాటూరి మహావిష్ణు గిన్నిస్ బుక్‌లో స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జిఎం దామోదర్ మాట్లాడుతూ,ల "మహావిష్ణు సాధన ప్రతి ఒక్కరికి ప్రేరణ. ఆయనను ఆదర్శంగా తీసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం కోసం వ్యాయామాలు చేయాలి, ఆత్మరక్షణ నైపుణ్యాలు అలవర్చుకోవాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఇంజనీర్‌లు ఉమామహేశ్వరరావు, వెంకట రాజ్,నారాయణ, యాదగిరి, శ్రీధర్,పిట్ సెక్రటరీలు పరమేశ్ యాదవ్, రామ్ శంకర్, యూనియన్ నాయకులు, ప్రకృతి ప్రేమికుడు ప్రధాని నరేంద్ర మోడీ చేత ప్రశంసలు అందుకున్న కె.ఎన్.రాజశేఖర్, తాటి పాముల రమణ, ప్రసాద్, రసీదు,ఉద్యోగులు,డి.ఎల్.ఆర్ కార్మికులు,అప్రెంటీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉండవల్లి నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖపై మంత్రి సమీక్ష.

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

అక్టోబర్ 10 ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు త్వరలోనే పెండింగ్ రాయితీలు చెల్లించేందుకు అవసరసమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు. స్టార్టప్ ల వృద్ధిలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు చెప్పట్టాలని సూచన. వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత సమర్థంగా తీర్చిదిద్దాలని ఆదేశాలు. క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీపైనా సమావేశంలో చర్చ. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు ఆయా



పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఈడీబీ సమావేశంలో అధికారులను ఆదేశాలు.

## జైళ్లలోని ఖైదీలకు ఓటు హక్కుపై సుప్రీంకోర్టులో విచారణ కేంద్రానికి, ఈసీకి నోటీసులు

ఖైదీల ఓటు హక్కుపై సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం

దాదాపు 4.5 లక్షల మంది ఓటు హక్కు కోల్పోతున్నారని పిటిషన్

కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం

ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 62(5) రాజ్యాంగ విరుద్ధమని వాదన

నేరం రుజువుకాని విచారణ ఖైదీలకు అన్యాయం జరుగుతోందన్న పిటిషనర్

ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉన్నప్పుడు ఓటు ఎందుకు వద్దని ప్రశ్న

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10దేశవ్యాప్తంగా జైళ్లలో ఉన్న విచారణ ఖైదీలు, శిక్ష ఖరారు కాని సుమారు 4.5 లక్షల మందికి ఓటు హక్కును నిరాకరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) శుక్రవారం నోటీసులు జారీ చేసింది.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ద్వారా దాఖలైన ఈ పిటిషన్‌లో, ప్రజాప్రాతినిధ్య చట్టం (RPA), 1951లోని సెక్షన్ 62(5) కింద ఖైదీలపై విధిస్తున్న నిషేధం




రాజ్యాంగ హామీలకు, అంతర్జాతీయ ఒప్పందాలకు విరుద్ధంగా ఉందని వాదించారు.

ఓటర్ల జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ప్రకారం ఓటు హక్కు ఉంటుందని, కేవలం నివాసం లేకపోవడం, మతిస్థిమితం కోల్పోవడం లేదా ఎన్నికల సంబంధిత నేరాలకు పాల్పడటం వంటి కారణాలతో మాత్రమే ఆ హక్కును నిరాకరించాలని పిటిషనర్లు పేర్కొన్నారు. వాస్తవానికి శాసనసభ్యులకు వర్తించాల్సిన ఈ నిబంధనను, జైల్లో ఉన్న సాధారణ ఓటర్లందరికీ వర్తింపజేయడం చట్టవిరుద్ధమని వాదించారు.ఈ నిషేధం వల్ల న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం తగ్గుతుందని, ఇది ఏకపక్షంగా ఉందని పిటిషన్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. "భారత్‌లోని జైళ్లలో 75 శాతానికి పైగా విచారణ ఖైదీలే ఉన్నారు. వారిలో 80 నుంచి 90 శాతం మంది చివరికి నిర్దోషులుగా విడుదలవుతున్నారు. అయినా దశాబ్దాల పాటు వారు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు" అని తెలిపారు."జైల్లో ఉంటూ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనుమతిస్తున్నప్పుడు, నేరం ఇంకా రుజువుకాని సాధారణ పౌరులకు ఓటు వేసే హక్కును ఎలా నిరాకరిస్తారు?" అని పిటిషనర్లు ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 1,350 జైళ్లలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదా పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఖైదీల ఓటు హక్కును సులభంగా కల్పించవచ్చని సూచించారు. అనేక దేశాల్లో ఇలాంటి సంపూర్ణ నిషేధం లేదని, పాకిస్థాన్‌లో సైతం విచారణ ఖైదీలకు ఓటు హక్కు ఉందని పిటిషన్‌లో ఉదహరించారు.

## గిరిజన రైతుపై థర్డ్ డిగ్రీకి పాల్పడిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చిన జాతీయ మానవ హక్కుల కమిషన్

నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 10

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యూరియా కోసం ధర్నా చేసినందుకు గిరిజన రైతు సాయి సిద్దును విచక్షణారహితంగా కొట్టిన పోలీసులు సాయి సిద్దు భార్యను కులం పేరుతో దూషిస్తూ, అతనిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసిన సామాజికవేత్త రేవంత్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ ను వెంటనే విధుల నుండి తొలగించాలని ఎస్పీకి మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు ఈ సంఘటనపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసిన జాతీయ మానవ హక్కుల కమిషన్



Action Taken Report Called for(ATR) -1296/36/7/2025
1 message

<nhrc.india@nic.in> Fri, Oct 10, 2025 at 1:16 PM
To: sp@nlg.tspolice.gov.in, revanthklaw051@gmail.com

NATIONAL HUMAN RIGHTS COMMISSION
MANAV ADHIKAR BHAWAN BLOCK-C, GPO COMPLEX, INA, NEW DELHI- 110023
Fax No.: 011-24651332 Website: www.nhrc.nic.in
(Law Division)
Case No.- 1296/36/7/2025

Date : 10/10/2025

To,
THE SUPERINTENDENT OF POLICE
SP Office, Police Headquarters, Nagarjunar Colony, Nalgonda, Telangana - 508001
NALGONDA TELANGANA
Email- sp@nlg.tspolice.gov.in

Sub : Complaint/ Intimation from

KARUPOTHULA REVANTH
2-35/A GAJULAGATTU
MAHABUBABAD , TELANGANA
506134
Email- revanthklaw051@gmail.com , Mob No- 8985771375

Subject: Action Taken Report Called for(ATR) -1296/36/7/2025.

Sir/ Madam,

The complaint/ intimation dated 25/09/2025, was placed before the Commission on 10/10/2025. Upon perusing the same, the Commission directed as follows:

The Commission received a complaint on 25.09.2025, about custodial torture in Nalgonda, Telangana. Upon pursuing the same the Commission directed as follows:

The complainant reports the custodial torture of Mr. Sai Siddu, a tribal youth and auto driver from Kothapet Thanda, Telangana. On 9 September 2025, Vadapalli Police unlawfully entered his home at night, dragged him out while asleep, and subjected him to caste-based abuse and third-degree torture at the police station, resulting in a fractured leg. His wife, Mrs. Bathimila Dina, was also verbally abused, when she intervened. Despite visible injuries, the victim was given only painkillers and threatened into silence before the court. The complainant alleges violations of constitutional rights, SC/ST Act provisions, and Supreme Court custodial safeguards, and seeks intervention for independent inquiry, suspension of accused officers, medical care, compensation, and prosecution under relevant laws.

Let a copy of the complaint be transmitted to the Superintendent of Police, Nalgonda, Telangana, Bihar, through

# ట్రంప్ కు ప్రధాని మోదీ ఫోన్ గాజా డీల్ పై అభినందనలు, వాణిజ్య చర్చల ప్రస్తావన

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ సంభాషణ**
**చారిత్రక గాజా శాంతి ప్రణాళిక విజయంపై మోదీ అభినందనలు**
**ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చల్లో పురోగతిపై నేతల సమీక్ష**
**ఒకరినొకరు 'మిత్రుడు' అంటూ సోషల్ మీడియాలో పోస్టులు**
**నెల రోజుల వ్యవధిలో ఇద్దరు నేతలు మాట్లాడుకోవడం ఇది రెండోసారి**
**గాడిన పడుతున్న భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలు**

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10

భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య గురువారం ఫోన్ సంభాషణ జరిగింది. ఇజ్రాయెల్, హమాస్ మధ్య కుదిరిన చారిత్రక గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడం పట్ల ట్రంప్‌కు ప్రధాని మోదీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. అదే సమయంలో, ఇరు దేశాల మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వాణిజ్య చర్చల్లో సాధించిన పురోగతిని కూడా ఇరువురు నేతలు సమీక్షించుకున్నారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "నా మిత్రుడు, అధ్యక్షుడు ట్రంప్‌తో మాట్లాడాను. చారిత్రక గాజా శాంతి ప్రణాళిక విజయవంతమైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపాను. ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చల్లో సాధించిన మంచి పురోగతిని కూడా సమీక్షించాం. రాబోయే వారాల్లోనూ టచ్‌లో ఉండాలని అంగీకరించాం" అని మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇరువురు నేతల మధ్య ఫోన్ సంభాషణ జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. సెప్టెంబర్ 16న ప్రధాని మోదీ 75వ జన్మదినం సందర్భంగా ట్రంప్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన విషయం తెలిసిందే. ఆ సమయంలో కూడా ఉక్రెయిన్ శాంతి చర్చల విషయంలో ట్రంప్ చొరవకు మోదీ మద్దతు ప్రకటించారు. దీనికి ట్రంప్ కూడా ధన్యవాదాలు తెలిపారు. కొంతకాలంగా నెలకొన్న ఉద్రిక్తతల తర్వాత భారత్, అమెరికా సంబంధాలు మళ్లీ గాడిన పడుతున్నట్లు తాజా పరిణామాలు సూచిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు తిరిగి ప్రారంభం కావడమే ఇందుకు నిదర్శనం. గత నెలలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల




శాఖ మంత్రి పియూష్ గోయల్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్‌తో ఐక్యరాజ్యసమితిసాధారణసభసందర్భంగాసమావేశమయ్యారు. ఈ చర్చలు ఫలప్రదంగా జరిగాయని,త్వరలోనే ఇరు పక్షాలకు ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్‌తో వాణిజ్య చర్చల విషయంలో అమెరికా సానుకూలంగాఉందని, భారత్ కూడా ఆచరణాత్మక ధోరణితో వ్యవహరిస్తోందని యూఎస్ వాణిజ్య ప్రతినిధి గ్రీర్ ఇటీవల వ్యాఖ్యానించారు. అదేవిధంగా, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో భేటీ అనంతరం అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో కూడా భారత్ తమకు అత్యంత కీలకమైన దేశమని పేర్కొనడం ఇరు దేశాల మధ్య బలపడుతున్న సంబంధాలకు అద్దం పడుతోంది.

## నేడు నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన



నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 10

సీఎం చంద్రబాబు నేడు నెల్లూరు జిల్లాలోపర్యటించనున్నారు. హెలికాప్టర్లో బయల్దేరి సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలం ఈదగాలికి చేరుకుంటారు. నందగోకులంలైఫ్ స్కూల్ను ప్రారంభించి.విద్యార్థులతోమాట్లాడతారు.గోశాలకు వెళ్లి.నందిపవర్ ట్రెడ్మిల్,నందగోకులం సేవ్ దబుల్ ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఈదగాలిలో నూతనంగానిర్మించినవిశ్వసముద్రబయోఎనర్జీఇథనాల్‌ప్లాంట్ను ప్రారంభిస్తారు.

## ట్రంప్‌కు అశాంతి - దక్కని నోబెల్ !



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10

నోబెల్ శాంతి బహుమతి కోసం .. పరీక్షలు రాసిన విద్యార్థిలా .. ఇంకా చెప్పాలంటే చకోరపక్షిలా ఎదురు చూసిన ట్రంప్‌కు షాక్ తగిలింది. ఆయనకు నోబెల్ రాలేదు. వెనిజులా పార్లమెంట్ సభ్యురాలు మరియాకు ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి ప్రకటించారు. ఆమె వెనిజులాలో ప్రజాస్వామ్యం కోసం పోరాడారు.

ట్రంప్ తనకు శాంతి బహుమతి వస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఓ రకంగా ఆయన నోబెల్ కమిటీని ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ చేశారు. తనకు ఇవ్వకపోతే అమెరికాను అవమానించడమే అన్నారు. అయితే ఆయన నోబెల్ కోరుకున్నది గతంలో ఒబామాకు ఇచ్చారనే. ఒబామా కన్నా తాను ఎన్నో రెట్లు గొప్ప అని..యుద్ధాలను ఆపానని ఆయన చెప్పుకుంటూ ఉంటారు. తాజాగా గాజాలో కూడా ఆయన ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఒప్పందం కుదిర్చారు. కానీ రష్యా, ఉక్రెయిన్ మధ్య మాత్రం రాజీ కుదర్చలేకపోయారు.ట్రంప్ వల్ల శాంతి కాదు కదా.. నేడు ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన అనిశ్చితి కారణం అని విమర్శలు ఉన్నాయి. అయితే ఆయన మాత్రం స్వయం ప్రకటనలతో రచ్చ చేశారు. పాకిస్తాన్ వంటి దేశాలతో సిఫారసు చేయించుకున్నారు. కానీ నోబెల్ కమిటీ ఇలాంటి ఒత్తిళ్లకు.. సిఫారసకు లొంగే అవకాశం లేదు. ట్రంప్ నకు ఇప్పుడు తెలిసి వచ్చి ఉంటుంది. ఇప్పటి నుంచి ఆయన నోబెల్ కమిటీని.. నోబెల్ గ్రహీతల్ని కూడా టార్గెట్ చేసుకునే అవకాశం ఉంది. ఆయన అశాంతితో రగిలిపోయే సూచనలు ఉన్నాయి.

## ఇద్దరు పురుషుల మధ్య స్నేహం, అసహజ శృంగార బంధానికి దారిచివరికి హత్య

**3 తులాల బంగారం కోసం స్నేహితుడి హత్య**
**యూట్యూబ్‌లో చూసి, శబ్దం చేయకుండా చంపడం, మృతదేహాన్ని ముక్కలు చేయడం నేర్చుకొని దారుణం**

ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 10



ఖమ్మం జిల్లాకు చెందిన వెంకటేశ్వర్లు, అశోక్ ఇద్దరూ స్వలింగ సంపర్కులు తరచూ అశోక్ వద్దకు వచ్చి అశ్లీల కార్యకలాపాలు చేసి డబ్బులు ఇచ్చి వెళ్లడం అలవాటు చేసుకున్న వెంకటేశ్వర్లు ఈ క్రమంలో వెంకటేశ్వర్లు వద్ద డబ్బులు బాగా ఉన్నాయని గ్రహించి అతన్ని చంపేసి డబ్బు మొత్తం లాక్కుందామని పథకం వేసిన అశోక్, తన మరొక స్నేహితుడు పెంటి కృష్ణయ్య గత నెల 16న ఇంటికి వచ్చిన వెంకటేశ్వర్లును నిద్రలో ఉండగా, తల నరికి చంపి, శరీరాన్ని ముక్కలు ముక్కలు కవర్లలో పెట్టి పలు చోట్ల పారేసిన అశోక్, కృష్ణయ్య.. వీరిద్దరికీ సహాయం చేసిన నగ్మా అనే మహిళ వెంకటేశ్వర్లు మెడలో ఉన్న 3 తులాల బంగారం తీసుకొని, అతని ఫోన్‌లోని ఫోన్ పే నుండి తరచూ డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసిన అశోక్ వెంకటేశ్వర్లు కనిపించడం లేదని మిస్సింగ్ కేసు నమోదు కాగా.. తల, చేతులు లభించడంతో మర్డర్ కేసుగా దర్యాప్తు చేసిన పోలీసులువెంకటేశ్వర్లు ఫోన్ పే నుండి డబ్బులు బదిలీ అవ్వడం గ్రహించి అశోక్‌ను అరెస్ట్ చేయగా, బయటపడ్డ సంచలన విషయాలు వెంకటేశ్వర్లు మృతదేహంలోని కొన్ని శరీర భాగాలను నదిలో వేయడంతో ఇంకా దొరకని మొండెం.


## అమరావతి రుషికొండ ప్యాలెస్‌పై కేబినెట్ సబ్ కమిటీ భేటీ.



అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 10

భేటీలో పాల్గొన్న మంత్రులు పయ్యావుల, దుర్గేష్, బాలవీరాంజనేయస్వామి. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజా అవసరాల కోసం ఏ విధంగా వినియోగించుకోవాలనే అంశంపై కేబినెట్ సబ్ కమిటీ చర్చ. పలువురి అభిప్రాయాలు సేకరించి తుదినిర్ణయం తీసుకోనున్న కేబినెట్ సబ్ కమిటీ.

## గుంటూరు అన్నపర్రు బీసీ హాస్టల్‌లో 47 మంది విద్యార్థుల అస్వస్థతకు ఫుడ్‌పాయిజన్ కారణం అయి ఉంటుందని వైద్యుల ప్రాథమిక నివేదిక.



గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 10

హాస్టల్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, గుంటూరు కలెక్టర్. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వార్డెన్ హాస్టల్‌కు రావట్లేదని ఫిర్యాదులు అందాయి. వార్డెన్‌పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరా. అన్నపర్రు హాస్టల్‌లో వైద్యశిబిరం ఏర్పాటు చేశాం విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు చేస్తున్నాం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

## ఏపీలో మంటగలసిన మానవత్వం

**చెల్లెలిపై లైగింక దాడి చేసిన అన్న.. గర్భం దాల్చి, మగబిడ్డకు జన్మనిచ్చిన బాలిక**

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10

అన్నమయ్య జిల్లా కేవీ పల్లె మండలలోని ఓ గ్రామంలో దారుణం తండ్రి పక్షవాతంతో మంచానికి పరిమిత అవ్వడం, తల్లి ఆర్థిక పరిస్థితులతో గల్ఫ్ దేశానికి వెళ్ళడంతో ఇంటి దగ్గర ఒంటరిగా ఉంటున్న బాలిక ఇది అదునుగా చూసి బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ పెద్దనాన్న కుమారుడు బాలిక గర్భం దాల్చడంతో పీలేరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించిన దగ్గరి బంధువులు ఆ ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చిన బాలిక.. ఈ విషయం తెలుసుకొని గ్రామం నుండి పారిపోయిన బాలిక అన్న ఆ పసిబిడ్డను ఎవరికైనా ఇచ్చేయాలని, బాలిక బాగోగులు తాము చూసుకుంటామని మంతనాలకు దిగిన నిందితుడి కుటుంబసభ్యులుదీంతో పసిబిడ్డను ఎవరికైనా ఇచ్చేయాలని కొంతమందితో సంప్రదింపులు చేస్తుండగా విషయం బయటకు తెలియడంతో, స్వగ్రామానికి బాలికను తీసుకొని వెళ్ళిపోయిన బంధువులు




పోలీసులు, ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా కాన్పు చేసి, పసిబిడ్డను వేరే వారికి ఇవ్వడానికి సంప్రదింపులు జరిపిన ఆసుపత్రి నిర్వాహకులు దీనిపై ఐసీడీఎస్ అధికారులు స్పందించకపోవడంతో తొలుత తీవ్ర విమర్శలు అనంతరం రంగంలోకి దిగి ఆసుపత్రి యాజమాన్యంపై మండిపడ్డ ఐసీడీఎస్ అధికారులు.

## భారత సైన్యానికి 'విద్యుత్ రక్షక్'పై పేటెంట్



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10

రక్షణ రంగంలో భారత సైన్యం గణనీయమైన పురోగతి సాధించింది. ఇండియన్ ఆర్మీ కార్ప్స్ ఆఫ్ ఇంజనీర్కు చెందిన మేజర్ రాజ్ ప్రసాద్ ఆర్ఎస్.. ఇన్నోవేషన్, పోర్టబుల్ మల్టీ టార్గెట్ డిటోనేషన్ (WEDC) పరికరాన్ని అభివృద్ధి చేశారు. విద్యుత్ రక్షక్ గా పిలిచే దీనికి తాజాగా పేటెంట్ హక్కులు పొందారు. సంక్లిష పరిస్థితుల్లో విద్యుత్తు వ్యవస్థలను కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. ఇది సుదూర లక్ష్యాలను ఛేదిస్తుంది.

## నానిVs ఎస్ ఐ నేనేంటో చూపిస్తాఏం ఉరేస్తారా?




మచిలీపట్నం నివాస్ న్యూస్ అక్టోబర్ 10

మచిలీపట్టణం ఎస్ ఐ.పై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని చిందులు తొక్కారు. వైసీపీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్నను ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. మాట్లాడాలని పి ఎస్ .కు పిలిచి అరెస్ట్ చేస్తారని అని ఫైర్ అయ్యారు. తానేంటో చూపిస్తానంటూ వార్నింగ్ ఇచ్చారు. దీనికి SI కూడా స్ట్రాంగ్గానే రిప్లై ఇచ్చారు. ఇదేం బాగులేదు సార్ అంటూనే... మహా అయితే ఏం చేస్తారు? .. ఉరేస్తారా అంటూ SI గట్టిగా ఇచ్చేశారు.

## చిత్తూరు లేడీస్ హాస్టల్ బాత్రూంలో హిడెన్ కెమెరా




చిత్తూరు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 10

అపోలో యూనివర్సిటీ గర్ల్స్ బాత్రూంలో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన టాయిలెట్స్ లో శబ్దం వస్తుందని గమనించిన విద్యార్థిని, ఈనెల 1న యూనివర్సిటీ రిజిస్టార్ కు సమాచారం అపోలో యూనివర్సిటీ రిజిస్టర్ పోతురాజు రహస్యంగా తాలూకా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన చిత్తూరు తాలూకా పోలీసులుతమిళనాడుకు చెందిన ఓ ప్రైవేటు సైట్ ఇంజనీర్ కాంతా రూబెన్, విరుద్ నగర్ జిల్లా వాసినిందితుడు వద్ద నుండి ఇప్పటికే మొబైల్, ల్యాప్టాప్ స్వాధీనం నిందితుడిని విచారిస్తున్నట్లు చిత్తూరు తాలూకా సిఐ నిత్య బాబు.!

## భారత్‌లోని 100 మంది సంపన్నుల జాబితాను విడుదల చేసిన ఫోర్బ్స్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10

ముకేష్ అంబానీ 105 బిలియన్ డాలర్లతో మొదటిస్థానం లో నిలిచారు. గౌతమ్ అదానీ 92 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో ఉన్నారు. జిందాల్‌కు చెందిన సావిత్రి జిందాల్ 40 బిలియన్ డాలర్లతో మూడోస్థానంలోలి టెలికం దిగ్గజం సునీల్ మిట్టల్ 34 బిలియన్ డాలర్లతో నాలుగో స్థానంలో నిలిచారు టెక్ బిలియనీర్ శివ నాడార్ 33 బిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో నిలిచారు.లి

# పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తాం మీ ఊరికీ వస్తున్నారా? జర జాగ్రత్త

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామ్.. అంటూ మీ ఊరి వీధుల్లోకి ఎవరైనా వస్తే తొందరపడి మీ ఇంట్లోని పాత మొబైల్ ఫోన్లను అమ్మేయకండి. ఇలా చేయడం వల్ల పీకల్లోతు చిక్కుల్లో పడతారని అధికారులు హెచ్చరిస్తున్నారు.

సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ, ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకుంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్..

సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ, ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకుంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్..

ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్‌వేర్ సేకరించి, మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు. ఇలా వచ్చిన డబ్బులో నుంచి ఈ మొబైల్ ఫోన్లను సేకరించి తెచ్చిన వారికి కమీషన్ ఇచ్చి దందా సాగిస్తున్నారు.

ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్‌వేర్ సేకరించి, మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు. ఇలా వచ్చిన డబ్బులో నుంచి ఈ మొబైల్ ఫోన్లను సేకరించి తెచ్చిన వారికి కమీషన్ ఇచ్చి దందా సాగిస్తున్నారు.

ఇలా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఈ దందా సాగుతుంది. తాజాగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు నాలుగు బైక్‌లపై వచ్చారు. పోలీసులను చూసీచూడగానే తత్తరపాటుతో వెంటనే వెనుదిరిగి వేగంగా పారిపోయేందుకు యత్నించారు. వారిని పోలీసులు వెంబడించగా బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్ అనే వ్యక్తి దొరికాడు.

ఇలా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఈ దందా సాగుతుంది. తాజాగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం



పోలీసులు అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు నాలుగు బైక్‌లపై వచ్చారు. పోలీసులను చూసీచూడగానే తత్తరపాటుతో వెంటనే వెనుదిరిగి వేగంగా పారిపోయేందుకు యత్నించారు. వారిని పోలీసులు వెంబడించగా బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్ అనే వ్యక్తి దొరికాడు.

ఇతడు పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామంటూ ఊరూరా తిరుగుతుంటాడని, పాతవి, పాడైన మొబైల్స్ తీసుకుని ప్లాస్టిక్ సామాన్లు ఇస్తుంటాడని తెలపాడు. ఈ మొబైల్స్‌ను బీహార్‌కు తీసుకెళ్లి.. అక్కడ తన్వీర్, హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నట్లు తెలిపాడు. పట్టుబడిన ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాన్లు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇతడు పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామంటూ ఊరూరా తిరుగుతుంటాడని, పాతవి, పాడైన మొబైల్స్ తీసుకుని ప్లాస్టిక్ సామాన్లు ఇస్తుంటాడని తెలపాడు. ఈ మొబైల్స్‌ను బీహార్‌కు తీసుకెళ్లి.. అక్కడ తన్వీర్, హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నట్లు తెలిపాడు. పట్టుబడిన ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాన్లు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. హైకోర్టు స్టేపై ఆర్.కృష్ణయ్య మండిపాటు..

హైదరాబాద్ న్యూస్ అక్టోబర్ 10

హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఇచ్చిన స్టే జీర్ణించుకోలేక పోతున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవోను, స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ చరిత్రలో నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎప్పుడూ స్టే ఇవ్వలేదు అని చెప్పారు. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వవద్దని సుప్రీంకోర్టు తీర్పు ఉందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టుకు విరుద్ధంగా హైకోర్టు స్టే ఇవ్వడం బీసీ



ప్రజల నోరు కొట్టడమేనని.. నోటికాడ అన్నం ముద్ద లాక్కోవడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంటే ఇంత చిన్నచూపు, నిర్లక్ష్యమా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తన వంతు ప్రయత్నం చేసుకుంటూ వస్తుందని చెప్పారు. దీని వెనుక ఏదో కథ నడిచినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు..

# పైకి చూసి బుద్ధిమంతురాలు అనుకునేరు బురిడీ కొట్టించడంలో ఘటికురాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 10 ఒకటి కాదు రెండు కాదు మాయ మాటలు చెప్పి ఏకంగా 18 కోట్ల రూపాయలను కాజేసింది. ఇదంతా చేసింది ఎవరు అనుకొంటున్నారు.. ఒక మహిళ ఇదంతా చేసింది. ఇలా చేయడమే కాకుండా డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగిన వారిపై తన మనషులతో ఇష్టారీతిన దాడి చేయించింది. ఒకటి కాదు రెండు కాదు.. మాయమాటలు చెప్పి ఏకంగా 18 కోట్ల రూపాయలు వసూలు చేసింది ఓ కిలాడీ లేడీ. మా డబ్బులు మాకు ఇవ్వమని బాధితులు డిమాండ్ చేయడంతో.. వారిపై తన మనుషులతో దారుణంగా దాడికి పాల్పడింది. ఈ దాడిలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. పటాన్‌చెరులో ఊహించని మోసం వెలుగు చూసింది. ఏపీకి చెందిన ఓ ఎమ్మెల్యే పేరు చెప్పి విద్య అనే మహిళ అనేక మంది మహిళలను మోసం చేసింది. తక్కువ ధరకు బంగారం, ఇచ్చిన డబ్బుకు రెట్టింపు ఇస్తానని వారికి మాయమాటలు చెప్పి దాదాపు రూ. 18



కోట్ల వరకు వసూలు చేసింది. మాజీ ఎమ్మెల్యే నుంచి దాదాపు 2 వేల కోట్ల రూపాయలు వస్తున్నాయని.. కంటైనర్లు కొనేందుకు డబ్బులు కావాలని వారిని నమ్మించింది. వారాసిగూడలో ఉన్నప్పుడు ఈ మోసాలకు పాల్పడిన విద్య.. ఆ తరువాత తన మకాంను పటాన్ చెరుకు మార్చింది. బాధితులు బంగారం, డబ్బు గురించి అడిగినప్పుడల్లా రేపు, మాపు అంటూ సమాధానం చెబుతూ వచ్చింది. ఏడాదిన్నరగా పటాన్‌చెరులో ఉంటోంది. డబ్బులు కోసం బాధితులు ఒత్తిడి చేయడంతో గురువారం వారిని పటాన్‌చెరులోని తన నివాసానికి పిలిపించి విద్య భర్త అనుచరులతో దాడి చేయించింది. విద్య, ఆమె భర్త అనుచరుల దాడిలో పలువురు మహిళలు గాయపడ్డారు. ఈ దాడిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వారిని ఆస్పత్రికి తరలించారు. తమకు న్యాయం చేయాలంటూ పటాన్ చెరు పోలీసులను ఆశ్రయించారు బాధితులు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


# ఈ నెల 14న రాష్ట్ర బంద్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర బంద్కు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. అన్ని బీసీ సంఘాలు, కుల సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్న అన్ని రాజకీయ పార్టీలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ బద్ధమైనవి, న్యాయబద్ధమైనవిగా పేర్కొన్నారు. దయజేసి దీనికి ఎవరూ అడ్డు రావొద్దని కోరారు.


# జూబ్లీహిల్స్‌లో వాహన తనిఖీలురూ.9 లక్షల నగదు సీజ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

హైదరాబాద్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రూ.9 లక్షల నగదును పోలీసులు సీజ్ చేశారు. జూబ్లీహిల్స్ పోలీసులు రోడ్ నంబర్ 5లోని మెట్రోస్టేషన్ వద్ద ఎస్ఐ జగదీష్ ఆధ్వర్యంలో గురువారం వాహన తనిఖీలు చేపట్టారు. అదే సమయంలో ఎల్‌బీనగర్ సరస్వతీనగర్ కాలనీలో నివాసముంటున్న బిల్డింగ్ మెటీరియల్ సూపర్‌వైజర్ అయితగోని రవి చేతిలో బ్యాగుతో మెట్రో స్టేషన్ మెట్లు ఎక్కుతూ అనుమానాస్పదంగా కనిపించాడు.పోలీసులు అతడి బ్యాగు తనిఖీ చేయగా భారీగా నగదు కనిపించింది. ఆ డబ్బు లెక్కించగా రూ.9 లక్షలు అని తేలింది. నగదుకు సంబంధి పత్రాలు చూపించలేక పోవడంతో పోలీసులు నగదును సీజ్ చేసి ఎన్నికల అధికారికి అప్పగించారు..

# విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ (వి ఓ ఏ) లకు ప్రభుత్వం తీపి కబురు


GOVERNMENT OF ANDHRA PRADESH
PANCHAYAT RAJ AND RURAL DEVELOPMENT (RD.I) DEPARTMENT

Memo.No.1021616/RD.I/A2/2025, Dated:09.10.2025

Sub: PR & RD – SERP – Village Organization Assistants (VOAs) – Fixing of tenure – Further instructions issued – Reg.

Ref: 1. Govt. Memo. No.1021616/RD.I/A1/2019, dated 05.11.2019.
2. Govt. Memo. No.1021616/RD.I/A1/2019-1, dated 27.11.2019.
3. From the CEO, SERP, e-file Computer No.2971635, received on 09.10.2025.

A.P & T.G Live Update News

In the references 1st and 2nd cited, the tenure of the Village Organization Assistants has been fixed for a period of (3) years with effect 01.12.2019.

2. Based on the several representations received from various Associations, the CEO, SERP, vide reference 3rd cited has submitted a proposal with regard to the tenure of VOAs.

3. Government, after careful examination of the proposal of the CEO, SERP, the existing provision of fixed tenure of 3 years for Village Organization Assistants is hereby kept in abeyance.

4. The Village Organisation is the authority to select or remove the Village Organisation Assistant (VOA), based on performance following the due procedure. Whenever a Village Organisation selects or removes a Village Organisaiton Assistant (VOA), the Assistant Project Manger of the Mandal Samakhya shall upload the corresponding resolution to the Project Director, DRDA through the designated login. The Project Director, DRDA shall verify and take necessary action.

5. In case of financial misappropriation, the PD, DRDA is empowered to take appropriate action including initiation of criminal proceedings, based on the severity of the misconduct committed by the VOA.

6. The above instructions shall come into force with immediate effect.

7. The CEO, SERP shall take further necessary action accordingly.

KARUNA VAKATI
EX-OFFICIO SECRETARY TO GOVERNMENT

To
The Chief Executive Officer, SERP, 2nd floor, NTR Administrative Block, PNBS, Vijayawada.

**Copy to:**
OSD to Hon'ble Minister for MSME, SERP, NRI Empowerment & Relations.
PS to Prl. Secretary to Govt., PR & RD Department.
PS to Ex.officio Secretary to Govt., PR & RD Department.

// FORWARDED BY ORDER //

SECTION OFFICER

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

వి. ఓ.ఏ.ల స్థిరమైన 3 సంవత్సరాల పదవీ కాలం నిబంధనను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం ఇందుకు సంబంధించిన మెమో జారీ చేసింది. ఇకపై, గ్రామ సంస్థలకే బి ఓ ఏ.ను ఎంపిక చేయడం లేదా తొలగించడం చేసే అధికారం ఉంటుంది. పనితీరు ఆధారంగా నిర్ణయం తీసుకోవాలి. ఎంపిక/తొలగింపు జరిగితే, మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆ తీర్మానాన్ని డి ఆర్ డి ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు అప్‌లోడ్ చేయాలి ఆర్థిక అక్రమాలు జరిగితే, పి.డి.డి.ఆర్.డి ఏఅవసరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి అధికారాన్ని కలిగి ఉంటారు.ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయి.

# పొట్టిగా ఉన్నాడని బావను చంపిన బావమరిది

## గుంటూరులో పెళ్ళైన 10 రోజులకే వరుడి హత్య



**బాపట్ల జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 10**

వేమూరు మండలం ఏడవురు గ్రామానికి చెందిన కుర్రా గణేష్‌కు, దూరపు బంధువులైన తెనాలికి చెందిన కీర్తి అంజనీ దేవి అనే యువతితో పెళ్లి సంబంధం కోసం వెళ్లిన కుటుంబసభ్యులు కుర్రా గణేష్ పొట్టిగా ఉన్నాడని పెళ్లికి నిరాకరించిన యువతి తల్లిదండ్రులు.. కానీ మొదటి చూపులోనే ఒకరినొకరు ఇష్టపడ్డ కుర్రా గణేష్, కీర్తి అంజనీ దేవిఒకరి నెంబర్లు ఒకరు మార్చుకొని, రోజు ఫోన్ మాట్లాడుకుంటూ దగ్గరైన వీరిద్దరూ.. పెద్దలు ఒప్పుకోవడం లేదని పారిపోయి 10 రోజుల క్రితం అమరావతి గుడిలో పెళ్లి చేసుకున్న ఈ జంటపొట్టిగా ఉన్నాడని, తన చెల్లికి మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకున్నాడని గణేష్ అంతు చూస్తానని వార్నింగ్ ఇచ్చిన యువతి సోదరుడు దుర్గారావు.. తనకు యువతి కుటుంబసభ్యులతో ప్రాణహాని ఉందని నల్లపాడు పోలీసులను ఆశ్రయించిన గణేష్ పెళ్లి గుడిలో చేసుకున్నానని, రిసెప్షన్ గ్రాండ్‌గా చేసుకోవాలని బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకెళ్తున్న బావ గణేష్‌ను, నడిరోడ్డుపై కత్తితో విచక్షణారహితంగా పొడిచి చంపిన బావమరిది దుర్గారావు దుర్గారావును అతని స్నేహితులను అరెస్ట్ చేసిన పోలీసులు.. విచారణలో బావ పొట్టిగా ఉన్నాడని, తన చెల్లికి మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకున్నాడని అందుకే చంపానని ఒప్పుకున్న దుర్గారావు.

# కాంగ్రెస్ ప్రయత్నాలు ఆర్గానిక్ అని బీసీలు నమ్ముతారా?

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 10 స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోపై హైకోర్టు స్టే విధించింది. దీంతో మండల్ కమిషన్ లాంటి ఉద్యమం తెస్తామని ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. తీన్మార్ మల్లన్న బంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఇతర నేతలూ స్పందించారు. రాజకీయ పార్టీలు .. ఒకరిపై ఒకరు నిందలేసుకున్నాయి. రేవంత్ రెడ్డి బీసీలను మోసం చేశారని హరీష్ రావు ఆరోపించారు. అసలు బీఆర్ఎస్ చేసిన చట్టం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని భట్టి విక్రమార్క ప్రెస్‌మీట్ పెట్టి ఆరోపించారు. ఎవరి రాజకీయం వారిదే. నిజంగా బీసీలు ఏమనుకుంటున్నారు ?

రాజకీయ ఆయుధంగా మారిన బీసీలు

బీసీ సామాజికవర్గానికి చెందిన వారు తెలంగాణలో యాభై శాతానికిపైగా ఉన్నారని కులగణన రిపోర్టులో తేల్చారు. వారి మద్దతు ఉంటే తిరుగులేని విధంగా అధికారాన్ని చెలాయించవచ్చని అనుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ ఇచ్చిన రేవంత్ దాన్ని అమలు చేసేందుకు ఉన్న మార్గాలన్నీ ప్రయత్నించారు. కానీ అలా అమలు చేయడానికి ఉన్న ఒకే ఒక్క మార్గం రాజ్యాంగ సవరణ. అలా చేయాలంటే కేంద్రంలో రాహుల్ ప్రధాని కావాలి. ఇప్పుడు కాలేదు. అందుకే అవకాశం లేదు. కానీ రేవంత్ ఇచ్చిన హామీని ఎలాగోలా అమలు చేయాలని .. లేని



దారులతో ప్రయత్నిస్తున్నారు . అది మరింత పీటముడికి కారణం అవుతోంది.

కాంగ్రెస్ ప్రయత్నాలు ఆర్గానిక్ అని బీసీలు నమ్ముతారా?

బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ చేస్తున్న ప్రయత్నాలు ఆర్గానిక్ అని బీసీలు నమ్ముతారా అన్న ప్రశ్నపైనే ఇప్పుడు ఆ పార్టీకి ఆదరణ ఉంటుందా.. వారంతా వ్యతిరేకమవుతారా అన్నది తేలాల్సి ఉంది. రిజర్వేషన్లు సాధ్యం కాదనుకున్నప్పుడు ఏదో విధంగా ప్రజలకు సర్దిచెప్పాలి. వీలైనంత వరకూ ఆ ప్రయోజనాలు అందించే ప్రయత్నం చేయాలి. కానీ చెల్లని జీవోలతో పోరాటం చేస్తే ప్రయోజనం కష్టం. కాంగ్రెస్ ఇచ్చిన జీవో చెల్లుతుందని కనీస అవగాహన ఉన్న ఒక్కరు కూడా చెప్పలేరు. స్వయంగా రేవంత్ కూడా బీసీల రిజర్వేషన్లను కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించిన తర్వాత జీవోలతో ఎలా ఇచ్చేస్తారని ప్రజలు అనుకుంటారు ?. అయితే తమ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి ఉందని కాంగ్రెస్ నేతలు గట్టిగా ప్రచారం చేస్తున్నారు. ప్రజలు నమ్ముతారా లేదా అన్నదానిపైనే తదుపరి పరిణామాలు ఉంటాయి.

లేనిపోని వివాదాన్ని పెద్దది చేసుకోవడమే !

రిజర్వేషన్ల రాజకీయాలు ఎప్పటికైనా రివర్స్ అవుతాయి. కులగణన వల్ల కాంగ్రెస్ పార్టీకి మైలేజీ వచ్చిందో.. మైనస్ అయిందో అంచనా వేయడం కష్టం. బీసీలు సమాన అవకాశాలు కోరుతున్నారు. రాజకీయ పరంగా అవకాశాలు కోరుతున్నారు. రిజర్వేషన్ల పేరుతో వారిని రెచ్చగొట్టడం మాత్రం.. రివర్స్ అవుతుంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఆ అంశాన్ని చాలా అంటే చాలా పెద్దదిగా చేసుకుంది. బీసీలు కాంగ్రెస్ ను ఎలా చూస్తారన్నదే ఆ పార్టీకి కీలకం. తేడా వస్తే చాలా నష్టపోవాల్సి ఉంటుంది.

# విఓఎల సమస్యలు పరిష్కరిస్తాం

అమరావతి బ్యూరో : గ్రామ సంఘ సహాయకుల (విఓఎ) న్యాయమైన డిమాండ్లను త్వరలోనే పరిష్కరిస్తామని గ్రామీణ పేదరిక నిర్మూలనా శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సచివాలయంలో మంత్రిని ఎపి వెలుగు ఉద్యోగుల (యానిమేటర్స్) యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రూపాదేవి, కె.ధనలక్ష్మీ తదితరులు మంత్రిని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కాలపరిమితి సర్క్యులర్ అమలు నిలుపుదల చేస్తూ నిర్ణయం తీసుకున్నందుకు యూనియన్ రాష్ట్ర కమిటీ మంత్రికి అభినందనలు తెలిపింది. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మీ మాట్లాడుతూ.. విఓఎలు రకరకాల యాప్‌లకు సంబంధించి ప్రజల నుంచి వివరాలు సేకరించి ప్రభుత్వానికి పంపించాల్సి వస్తుందన్నారు. ఈ విధులు నిర్వహించడానికి సెల్ ఫోన్‌లు సక్రమంగా పని చేయకపోవడం వల్ల యానిమేటర్లు ఇబ్బందులు పాలవుతున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. మహిళా మార్టులను రద్దు చేయాలని కోరారు. వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తూ హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని కోరారు.